# అంతస్సంఘర్షణ

## యాసలపు సూర్యారావు




ఎలక్షను డ్యూటీలో ఉన్నాడు ఆనందరావు.

ఆఫీసు ప్యూన్ అప్పారావు అప్పుడే పోస్టు మేన్ ఇచ్చిన ఉత్తరాలలో ఉన్న లెటరు తీసికొచ్చి ఆనందరావుకి అందించాడు. ఆనందరావు లెటరు తీసుకుని రైటింగ్ చూసి చూడగానే అది భార్య సునంద నుండి వచ్చిందని ఇట్టే గ్రహించాడు. తను డ్యూటీలో జాయిన్ అయిన వెంటనే లెటరు రాస్తానని చెప్పి ఇంత వరకు రాయలేనందుకు మనసులోనే బాధ పడ్డాడు. తన భార్య సునంద లెటరు రాసినందుకు మనసులోనే ఆనంద పడ్డాడు.

కవరు చించి చదవటం ప్రారంభించాడు.

ప్రియమైన శ్రీవారికి మీ భార్య సునంద ప్రేమతో రాయునది-ఏమండీ.... మీరువెళ్ళిన తరువాత నేను ఒంటరి తనాన్ని భరించలేక పోతున్నానంటే నమ్మండి.

ఒక రోజు ప్రశాంతత కోసమని నేను ఒక్కర్తినీ ఆల్బాపార్కుకి వెళ్ళాను. అది సాయం సమయం.

అక్కడున్న వారందరికంటే అమితమైన ఆనందం నా ఒక్కదానికే లభించింది. అది నా జీవితంలో నేనెప్పుడూ చూడని ఓ అందమైన అబ్బాయిని చూశాను. ఆ మరుక్షణమే ఒంటరి తనాన్ని మరిచాను. నా కళ్ళు అతని కళ్ళతో తీయని భాషలాడాయి. నాగుండె లోతుల్లో దాగిన అనురాగపు బంధాలు నన్ను కదిలించాయి. నాలో మమతాను రాగాలు వికసించాయి. అతని మేని తాకిన చాలు నా బ్రతుకులో కోటి వెలుగుల పంట అనిపించింది. అతను అడుగులో అడుగువేసి నడుస్తు ఉంటే పార్కులోని ఆ లేలేత గడ్డి పరకలు సుతి మెత్తని అతడి పాదాలు గాయ పడతాయని అడుగు తీసి అడుగు వేసి నప్పుడల్లా నా గుండెల్లో ముళ్ళు గుచ్చుకున్నాయంటే నమ్మండి....

అంత వరకూ ఆనందంగాచదివిన ఆనందరావుకి తన భార్య ఓ అందమైన అబ్బాయిని చూసేనని రాసేటప్పటికి ఒళ్ళంతా ముచ్చెమటలు పట్టాయి. వెంటనే ప్యూను అప్పారావుని పిలిచి ఓ కాఫీ తీసుకు రమ్మన్నాడు.

ఆనందరావు మనసులో కల్లోలం ప్రారంభమైంది. చేతిలో. లెటరు టేబిల్ పై పెట్టాడు. అసలు తన భార్యకు ఎందుకు ఇటువంటిపాడు బుద్ది పుట్టిందా? అని ఆలోచించసాగాడు.

నేను కొద్ది రోజులు ఇంటి దగ్గర లేక పోయినంత మాత్రాన ఎవడో అందంగా ఉన్నాడని. వాడు తనకు నచ్చాడంటుందా?

పోనీ ఇంటి విషయాలలో తనని లెక్క చెయ్యలేదంటే.... అరవై వేలు కట్నం తెచ్చి. నాకు ఉద్యోగం కూడా వేయించిందికదా అని ఆ అహం భావం కొద్దీ మొగుణ్ణి లెక్క

చెయ్యటం లేదూ అంటే ఏదో సరిపెట్టుకు పోతున్నాము. కానీ ఈ వేళ ఎవడో నాకు వచ్చాడు వాడంటే నాకు ప్రాణం అని మొగుణ్ణయిన నాకే స్వయంగా లెటరు రాస్తుందా? అమ్మో! దీని కెంత ధైర్యం. అయితే ఈ కథ ఎన్నాళ్ళనుంచో జరుగుతున్నదన్న మాట. దీనికీ....వాడికీ!

నేను లేని సమయం చూసి తెగించి ఈ లెటరు రాశారన్నమాట. నాకు ఎలాగూ ఎలక్షను డ్యూటీ కదా! తొందరగా ఎలాగూరాడు అని వాళ్ళ ధైర్యం.

వాడి సంగతి దీని సంగతి తేలుస్తాను. ఇది ఇన్నాళ్ళూ నాపైచూపిస్తున్న ప్రేమంతా నటనన్నమాట. "అమ్మా! ఎంత మోసం!" అని పదే పదే అనుకుని గుండె బాదుకున్నాడు ఆనందరావు.

అప్పారావు కాఫీ తీసికొచ్చి ఇచ్చాడు. కాఫీ తీసికుని అప్పారావుని వెళ్ళి తన పని చూసుకోమన్నాడు ఆనందరావు. అప్పారావు వెంటనే అక్కడ నుండి వెళ్ళి పోయాడు.

కాఫీ సగం తాగి టేబుల్‌పై పెట్టాడు. వేడి కాఫీలో నుండి వస్తున్న ఆవిర్లు క్షణ క్షణానికి వేడెక్కుతున్న ఆనందరావు ఆలోచనలతో పోటీ పడుతున్నాయి. మళ్ళీ కాఫీ తాగడం మొదలు పెట్టాడు. ఇప్పుడు కాస్త మనసు కుదుట పడింది.

కొంత వరకు చదివి టేబుల్‌పై పెట్టిన లెటరులో ఇంకా ఏమి రాసుందో తెలుసుకోవాలనే ఆతృత ఎక్కువైంది ఆనందరావుకి గ్లాసు పక్కన పెట్టి టేబుల్‌పై ఉన్న లెటరు పైకి చెయ్యి పోనిచ్చాడు. ఆ లెటరుపై చెయ్యి పెడితే నిప్పులు పట్టుకున్నట్టుంది ఆనందరావుకి.

అయినా తప్పదన్నట్లు తీసి చదవ నారంభించాడు.

అనివార్యకారణాలవల్ల ఈవారం
"భరతఖండం భస్మమంటోంది"
సీరియల్‌ను
ప్రచురించలేకపోతున్నాం.

అతనికి వెనకా ముందూ ఎవరూ లేరట. ఒంటరి వాడట. ఎవరో దూరపు బంధువు లున్నారట. అయినా వాళ్ళతో తనకి లెక్కలేదట. ఇది అతని కూడా ఉన్న వాళ్ళని కనుక్కుంటే తెలిసింది. నేను "ఊఁ" అంటే చాలట. ఇక ఏరకమైన అభ్యంతరాలు లేవట. రావట! వాళ్ళు కూడా చెప్పారు. అబ్బాయి చాలా మంచి వాడు. ఇది నిజంగా మీ అదృష్టం. మీరు ఆలోచించకండి అని. నాకూ అది నిజమే అనిపించింది. అందుకే నేను కాదనలేక పోయాను. మీకు తెగించి ఈ లెటరు రాశాను.

మీరు అపార్థం చేసుకోరని నా గురించి మీకు బాగా తెలుసు. ఆస్తి ఉంది. ఐశ్వర్యం ఉంది. మీకు ఎలా ఉందో నాకు తెలియదు గాని నాకు మాత్రం జీవితంలో ఆనందంలేదు అది పొందాలన్నదే నా జీవితలక్ష్యం. అది ఇప్పుడు నాకు లభించింది. దానిని వదలటం నాకు సుతారం ఇష్టంలేదు. మీరు ఏమనుకున్నా నా నిర్ణయం మాత్రం మారదు. మీకు తెలుసు మనకు ఇక పిల్లలు పుట్టరని డాక్టర్లు తేల్చి చెప్పేశారు. అందుకే నాకు ఈ అబ్బాయి నచ్చాడు. వయసు మూడు సంవత్సరాలు మాత్రమే? పెంచుకుంటే మన ఇరువురి జీవితాల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. మన వంశం పేరు నిలుస్తుంది. మీరు తొందర్లోనే వస్తారని ఆశిస్తున్నాను.

మీభార్య
సునంద




వఫలము చిమకల దారి చూపగా
రమ్మంటు ముగ్గులు పిలువగా
రాయంచవలె వచ్చే రాణి సంక్రాంతి
తెల్ల మబ్బుల మేలి ముసుగును
మోమెల్ల నిండుగ కప్పుకొనుచును
చల్ల గాలుల పల్లకిలో
మెల్లగా సంక్రాంతి వచ్చేను!
వెన్నెలమ్మ వన్నెల విందుచేయగ
అమ్మల మిన్నలు చిందులేయగ
జంగమయ్యల శంఖనాదములు
రంగవల్లుల సింగారాలు
గంగిరెద్దుల విన్యాసాలు
అంగనామణుల మంగళ గీతాలు
పంటలు-చలిమంటలు-క్రొత్త
జంటల కోర్కె పంటలు
ఇంటింట నిండింపగా
ఇంటిల్లి పాదినీ దీవింపగా
కొలువుతీరి కలుముల రాణి
కొలువ రారె! శుభదాయినిని!

వడ్డూరి శ్రీనివాసరావు


# లక్ష రూపాయల విలువగల బహుమతులు గెలవండి.
# ప్రవేశరుసుము లేదు.

| | | |
|---|---|---|
| 26 | 19 | 24 |
| 21 | 23 | 25 |
| 22 | 27 | 20 |

మొదటి బహుమతి: వెస్పాస్కూటర్, రాజ్‌దూత్ మోటార్‌సైకిల్, కలర్ టి. వి. కన్సోలేషన్ బహుమతులు: చైన్‌లింక్ పథకం కింద లేటెస్ట్

ఇంపోర్టెడ్ జపాన్ మోడల్ సోనీ టూ-ఇన్-వన్ రూ. 250కే.

నిలువుగా, అడ్డంగా, క్రాస్‌గా ఎటుకూడినా మొత్తం 72 వచ్చేటట్టు, 20నుంచి 28వరకు అంకెలనుపయోగించి గళ్లను పూరించండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. 15లోగా చేరేటట్టు మీ ఎంట్రీలు పంపండి.

| | | |
|---|---|---|
| 25 | | · |
| | 24 | |
| | | 23 |

SAMRAT SALES (72 MSR)
POST BOX NO 7174 NEW DELHI-2